# ఆత్మ బాప్తీస్మము

## The Baptism of the Spirit

ఘనమైన ఆత్మ తత్వమును ప్రదర్శించు ఒక మతోద్యమము మా దేశమందును, విదేశములయందును ఇతరులు జరిగించిరి. వారు అపోస్థులుల కాలంలో సంఘము మీద కుమ్మరించబడిన పరిశుద్ధాత్మ వరములు కలిగినవారుగా నటించుచున్నారు. ఈ ఉద్యమమును సహజముగానే క్రైస్తవుల దృష్టిని ఆకర్షించుకుని వారిలో ఆసక్తిని రేకెత్తించుచున్నది. అనేకులు దానికి దగ్గరగా వచ్చి "ఈ మండుచున్న పొద" ను సమీపంగా చూచి ఆశ్చర్య పడుచున్నారు. నిజముగా ఇది దేవుని యొద్ద నుండి కలిగినదేనా? దీనిలోని లోపమేమిటి? పరి పౌలు కూడా దీనియందు శ్రద్ధతో మద్దతు నిచ్చినాడు కదా! మన సంఘములలో మనకు కూడా ఆ వరములు ఉంటే ఎంత అద్భుతంగా నుండునో కదా!

ఈ విధమైన ఉద్యమములు, వరములు క్రొత్త నిబంధన కాలములో కొన్నిసార్లు జరిగినను నిజానికి 20వ శతాబ్దిలో ఇవి వికసించాయి. ఈ ఆధునిక పెంతెకొస్తు ఉద్యమము ఆ శతాబ్ది ముగింపు తర్వాత ముఖ్యంగా దక్షిణ కాలిఫోర్నియాలో ఆరంభమైనది. జనవరి 1, 1901లో ఆగ్నెస్ ఓక్స్‌మన్ చేతులుంచుటను భాషలు మాట్లాడుటను పొందుకోవడం జరిగింది. 1906లో ఇంకా ఏడుగురు భాషలలో మాట్లాడిరి. లాస్ ఏంజిల్స్‌లోని సెయింట్ అజూసా నందు ఒక సంస్థ స్థాపించబడింది. వార్తా పత్రికా రంగం దీనియందు అధిక ఆసక్తిని కనపరచినది. అప్పటినుండి ఈ ఉద్యమం అభివృద్ధి చెందింది. ఈ ఉద్యమం యొక్క సిద్ధాంతం కొన్నిసార్లు సంపూర్ణ సువార్తగా అనగా, ఆత్మ వరములతో కూడిన రక్షణగా తెలుపబడింది. ఇది చతుర్ముఖ సువార్తగా కూడా పేరుపొందింది. దానిలోని 4 అంశములేవనగా , సంపూర్ణంగా పరిశుద్ధ పరచబడుట, భాషలతో కూడిన ఆత్మ బాప్తీస్మం, విశ్వాస సహిత స్వస్థత, రానున్న వేయి సంవత్సరముల పాలన గూర్చిన గొప్ప సంతోషం. పెంతెకొస్తు సంఘములు, నజరేయులు, చర్చ్ ఆఫ్ గాడ్ సంఘములు, ఇంకా ఇతరులు తమ ఆవిర్భావమునకు ఈ ఉద్యమమే కారణమని కృతజ్ఞత చూపుతాయి. కాని నెమ్మదిగా ఇది యావత్ ప్రపంచ క్రైస్తవ సంఘమునకు ప్రతినిధి వలె మారి, అన్ని సంఘ సమూహములలోనికి చేరింది. ఈ క్రొత్త బలమైన ముందడుగు "ఫుల్ గాస్పల్ బిజినెస్ మెన్స్ ఇంటర్నేషనల్ ఫెలోషిప్" సహవాసం సహకారంతో 1953లో వేసింది. అదే వరములు కలిగిన వ్యక్తి (వ్యక్తుల) సహవాసంతో తప్ప ఈ ఆధునిక వరములు, సాధారణముగా ధారాళముగా ఉండవని కనబడుచున్నది.

I యోహాను 4:1 "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళి యున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో, కావో పరీక్షించండి." లో బైబిల్ ఆజ్ఞాపించిన విధంగా ఈ ఉద్యమమునకు అంచనా వేయుట చాలా ముఖ్యము. ఒకవేళ దీనిని ఖండింపకుండుట ఎంత ముఖ్యమో, అలాగే అది దుష్టత్వమైతే దానిని అంగీకరించకుండుట అంతే ముఖ్యము. మేము పరిశుద్ధాత్మను ఆర్పివేయుటను గాని, ప్రవచించుటను విలువ లేని దానిగా చెప్పుటకు గాని, పరిశుద్ధాత్మకు విరోధముగా ఒక మాట మాట్లాడుట వంటి భయంకర పాపములు చేయకోరము. కొంతమంది మేమీ విధముగా చేయుచున్నామని చెప్పుచున్నారు. ఎందుకంటే చాలామంది "ఆత్మలో బాప్తీస్మము" అను అనుభవము ద్వారా నైతికంగా నూతనపర్చబడుట వారు గమనించారు.

అప్పుడు, ఇది ఆత్మ బాప్తీస్మమా? బైబిల్ పరిభాషకు మనం అనుగుణంగా ఉంటే మనం కాదు అని చెప్తాము. బాప్తీస్మము అను మాట నీటి బాప్తీస్మమునకు సంబంధించి, పాప క్షమాపణ కొరకు బాప్తీస్మము. సూచన ప్రాయంగా ఇది వెల చెల్లించుటయై ఉన్నది. మత్త 20:22. హెబ్రీ 9:10 లో ఇది "ఇవి దిద్దుబాటు జరుగు కాలం వరకు విధింపబడి, అన్నపానములతోను, నానావిధములైన ప్రక్షాళనములతోనూ సంబంధించిన శరీరాచారములు మాత్రమైయున్నవి."

ఎఫెసి 4:5 లో ఒకటే బాప్తీస్మమున్నదని చెప్పింది. మార్కు 16:16 ఇది రక్షణ కొరకవసరమని సెలవిస్తుంది. ఆసక్తి కరముగా హెబ్రీ 6:2 బాప్తీస్మముల సిద్ధాంతమునకు పునాదిని గూర్చి చెప్తుంది. బహుశా ఇది ఒక్కొక్కరి వ్యక్తిగత బాప్తీస్మమును గూర్చియై ఉండవచ్చును. ఏమైనా కాని, ఇక్కడ బాప్తీస్మము అంటే నీటి బాప్తీస్మమును గూర్చి ఉద్దేశించబడెననునది ఖచ్చితము. ఎందుకనగా పౌలు " ఒకటే బాప్తీస్మము" అని చెప్తున్నాడు. చివరిగా, మనకు పరిశుద్ధాత్మతోను, అగ్నితోను పొందు బాప్తీస్మమును గూర్చి లేఖన భాగములున్నవి, కాని ప్రవచన నేరవేర్పుగా మనం గమనించాలి. కనుక ఈ దినములలో "ఆత్మ బాప్తీస్మము" అను భావము బైబిల్‌కు చెందిన మాట కాదు.

ఎలాగైనా, దానిని మనం బాప్తీస్మం అని చెప్పినా, పెంతెకొస్తు అని చెప్పినా, కొరింధియనిజం అనినా, ధ్యానాసక్తిని రేపే ఆత్మీయ ఉద్యమం అనినా, ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే "ఇది న్యాయమైనదేనా?" సంఘములో అలాంటి ఉద్యమం ఎల్లప్పుడూ ఉంటుందని బైబిల్ చెప్తుందా? కనీసం అది తీర్పు దినమునకు ముందు అంత్యదినములలో ఉద్యమిస్తుందనైనా చెప్తుందా? చాలా మంది పెంతెకొస్తు వారు వాదించునట్లు "ఆత్మ పరిపూర్ణత" కలిగియుండుటకు నిజమైన సంఘమునకు ఇది అవసరమా?

దీనికి జవాబుగా మనం :-

1) నిజమైన క్రైస్తవ్యమునకు రుజువుగా ప్రత్యేకమైన ఆత్మీయ కృపా వరములు ఎక్కడైతే అవసరమో, అక్కడ కృపా సువార్త ఇప్పటికే చెడగొట్టబడింది.

ధర్మశాస్త్ర క్రియల మూలంగా కాక, విశ్వాసం ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నామని మనము బాగుగా ఎరిగి యున్నాము. కాని ఇంకా మరికొంత అనుభవము, ఆత్మయందు ఉన్నత స్థితి ఇంకా అవసరమైతే, అప్పుడు విశ్వాసమును బట్టి గాక మరి దేనిచేతనో రక్షింపబడియున్నాము. 7 బ్రూనర్ "ఏదైనా యాగము, ఏదైనా విధేయత, ఏదైనా అనుభవం లేఖనములలో కాని, పరలోక మాటలతో గాని బలపర్చబడినట్లయితే విశ్వాసమునకు అనుబంధముగాను దేవుని ఎదుట సంపూర్ణతకు సంబంధించిన నిబంధనగాను మారిన క్షణమున సంఘమునుండి ఒక నిర్ణయము ప్రకటించవలసియున్నది. మరియు అవసరమైనంత నిశ్చయతతో తప్పుడు బోధను ఖండించుటకు హెచ్చరిక చేయవలసి యున్నది." (1)

ఎలాంటి ప్రత్యేకమైన వరములు మనల్ను ఆపగలవు? మరియు మన రక్షణకు నిశ్చయత ఇవ్వగలవు? మార్కు 16:17లో నమ్మువారి వలన కలుగు 5 సూచక క్రియలు (వరములు కాదు) ఉన్నాయి. భాషలు మాట్లాడుట యందు స్వస్థత యందు మాత్రమే ప్రత్యేకత ఎందుకుండాలి? విషము త్రాగుట, పాములను ఎత్తిపట్టుకొనుట, దయ్యములను వెళ్ళగొట్టుట వంటివాటిని ఎందుకు చేర్చకూడదు. భాషలు మాట్లాడుట విశ్వాసమునకు ఒక రుజువైతే, అప్పుడు మరొక రుజువుగా విషమును ఎటువంటి హాని లేకుండా నేను త్రాగగలవాడుగా ఉండాలి. అపొస్థలుల స్వస్తతశక్తి గల నీడను కూడా ఎందుకు చేర్చకూడదు? (అపో. కా. 5:12 ff ) ఇతర అద్భుతములతో పాటు ఏసు చేసిన వాటికంటే అధికముగా పర్వతములను కదిలించుట వంటి వాటిని ఎందుకు ప్రదర్శించకూడదు? యోహాను 14:12. మనము పెంతెకొస్తు తర్కమును వెంబడించినట్లయితే "నిజమైన సంఘము" కొరకు పరీక్షలుగా ఒకరు నిర్దేశించు విలువలకు అంతం లేదు. న్యాయమైన లేఖన విలువలకు నిజ విశ్వాసమునకు సూచించు పైపై గుర్తులకు చాలా భేదం ఉంది. అదేమనగా ఆయన వాక్యంలో కొనసాగుట యోహా 8:31; విశ్వాసపుటొప్పుదల రోమా 10:9-10 పరస్పర సహోదర ప్రేమ యోహా 13:35. మరియు గలతీ 5:22-24లోని ఆత్మ ఫలములు.

అసాధారణమైన వరముల అవసరత అనునది త్రిత్వము యొక్క సిద్ధాంతమును చెడగొట్టును. ఎందుకనగా అది పరిశుద్ధాత్మ యొక్క సన్నిధి, కుమారుని సన్నిధికి భేదమున్నదని పరిగణిస్తుంది. పెంతెకొస్తు యొక్క తప్పుడు సిద్ధాంతము ప్రకారం హోకెమా గమనించినదేమనగా,

ఎవరైనా ఆత్మ బాప్తీస్మము పొందకపోతే, దేవుడు నియమించిన నాయుడు లేకుండా అతడు జీవిస్తున్నాడు. మార్పు చెందినపుడు మాత్రం అతడు క్రీస్తును అంగీకరించి ఉండవచ్చు. అయినప్పటికీ అతడు నాయకుడు లేనివాడు! కేవలం తన హృదయంలో క్రీస్తును మాత్రమే కల్గియుండుట అనునది తక్కువ రకపు అనగా రెండవ శ్రేణికి చెందిన క్రైస్తవత్వం.

బైబిలుతో ఇది పూర్తిగా ఎంత విరుద్దం? లేనియెడల క్రీస్తు బోధిస్తున్నాడు. "ఆయన నావాటిలోనివి. తీసుకుని మీకు తెలియజేయును కనుక నన్ను మహిమ పరచును." యోహా 16:14 ఆత్మ యొక్క కార్యము స్తుతించదగినది, కాని క్రీస్తును మించి ఆత్మను ఘనపరచుట తప్పు. . . . (2)

బైబిలునందు వ్రాయబడిన అసాధరణమైన వరములు విశ్వాసమునకు గుర్తులు కావు కాని క్రీస్తు యొక్క నిజమైన అపొస్తలులకు గుర్తు. అపొస్తలుల కార్యములు అంతా అపోస్తలుల మీద మాత్రమే ఆ వరములు కుమ్మరించబడినవి మరియు అపోస్తలుల ద్వారా ఇతరులు కూడా పొందారు. ఇంక మూడవ గుంపునకు అనుగ్రహించబడలేదు. క్రొత్త భాషలు మాట్లాడు ప్రతి సంఘటన అపోస్తలులు ఉన్నప్పుడే జరిగింది. కొన్నిసార్లు అపో. కా 19:6 లో వలె వారు చేతులుంచుట ద్వారా జరిగినది. కొన్నిసార్లు అపో. కా 10:45-47లో వలె కొర్నేలీ విషయంలో వారు చేతులుంచుట వారు ప్రసంగించుచుండగా జరిగింది.

ఈ అసాధారణమైన వరములు అపోస్తలత్వమునకు సూచనలని బోధించుటలో బైబిలు స్పష్టముగానున్నది. మార్కు 16:17లో ఆ వరములు ముందు తెల్పబడగా, 20వ వచనంలో శిష్యులు బయటికి వెళ్ళి బోధించారు. "వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి, వెనువెంట జరుగువచ్చిన సూచన క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమెన్." ఈ కారణం చేత ఆ సూచనలు జరిగాయి. వాక్యమును రుజువు చేశాయి. కావున పౌలు దెయ్యములను వెళ్ళగొట్టాడు. అపో. కార్యములు 16:18. పెంతెకొస్తు దినమందు అపోస్తలులు అన్యభాషలలో మాట్లాడారు. పౌలును పాము కరచుట వలన ఏ హాని కలుగలేదు. అపో.కా 28:5. చాలామంది శిష్యులు వ్యాధిగ్రస్తుల మీద చేతులుంచి స్వస్థపరచారు. లేఖనములకు వెలుపల అనగా అనుభవము ద్వారా యోహాను ఏహాని లేకుండా విషము త్రాగెనని తెలుపబడింది. (3) అదేవిధముగా అపో. కా. లో మత్తీయ పేర చీటి కోల్పోయిన జస్టస్ బరబ్బాకు కూడా జరిగింది.(4)

వరములు అపోస్తలత్వమును సూచించును అను సత్యము అపోకా 2:43 ద్వార తెలుస్తుంది అది అందరు అద్భుతములు చేశారని చెప్పలేదు. కాని "అద్భుతములు మరియు సూచనలు అపోస్తులులు జరిగించారని" వ్రాయబడింది. అపో.కా 4లో యూదు అధికారుల చేత బెదిరించబడిన తర్వాత పేతురు "ప్రభువా, ఈ సమయమందు వారి బెదిరింపులు రోగులను స్వస్థపరచుటకును, నీ

పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచన క్రియలను మహత్కార్యములను చేయుటకును నీ చెయ్యి చాచియుండగా, నీ దాసులు బహుధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము" అని ప్రార్ధించాడు. కొన్ని వచనముల తర్వాత మనం చూస్తే ఆ ప్రార్ధనకు జవాబు ఇలా ఉంది. "ఇదియుగాక అపోస్తులులు బహు బలముగా ప్రభువైన ఏసు పునరుదానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవ కృప అందరియందు అధికముగా ఉండెను."

హెబ్రీ 2వ అధ్యాయంలో అద్భుతములు చేయు ఆ తరము గతించినదనియు, "రక్షణ ప్రభువు బోధించుట చేత ఆరంభమై, దేవుడు తన చిత్తానుసారంగా సూచక క్రియలచేతను, మహత్కార్యము చేతను, నానావిధములైన అద్భుతముల చేతను, వినిన వారి చేత మనకు దృఢపరచబడెను." (మార్కు 16:20 తో పోల్చి చూస్తే) చివరిగా II కొరింథీ 12:12లో సూచనలు చేయుటయందు ఇతర అపోస్తులులకు సమానమని" పౌలు కనపరచబడెను."

వరములు మరియు అద్భుతములు జరుగుట కొంత కాలమునకు మాత్రమే పరిమితమయ్యాయి. ఎందుకనగా వాక్యమును అంతట విస్తరింపచేయుటకు తగినంతమంది బోధకులు లేరని సంఘము తెలిసికొనునట్లుగా అపోస్తులుల యొక్క తరము వారు ఘనత పొందినప్పుడు వరములు నిరుపయోగంగా, అవసరతలేకుండా అయ్యాయి. గొప్ప బోధకుడైన క్రిసోస్టమ్ "అలాంటి విషయములు జరిగాయి." కాని అవి ఎక్కువ కాలం నిలువవు." (5) అని అన్నారు. అగస్టిన్ "ఈ సూచనలు ఆ తరమునకు తగినవి, అవి అన్ని భాషలలోనూ పరిశుద్ధాత్మను చూపించు ఆనవాలుగాను ఈ భూమి అంతట, అన్ని భాషలలోకి దేవుని సువార్త ప్రచురమగునట్లుగా వ్రాయబడ్డాయి. ఆ విషయము ఆనవాలుగా జరిగింది మరియు ముగిసింది" (6).

బాప్తీస్మము గురించిన ఆయన ప్రసంగంలో "పూర్వపు దినములలో అటువంటి విషయములు విశ్వాసమునకు ఉపోద్ఘాతము వంటివి, కాని ఇప్పుడు చేతులుంచుట ద్వారా భాషలు మాట్లాడవలెనని ఎవరూ కోరుకొనరు." అనిచెప్పినారు. కాని ఆధునిక ఆత్మశక్తి కృపా ఉద్యమమును సమర్ధించువారితో వాదించాలి. I కొరింథీ 12:28లో వలె పౌలు అసాధారణ వరములు సంఘములలో మామూలు విషయమని తెల్పుచున్నాడు. "మరియు దేవుడు సంఘములలో మొదట కొందరిని అపోస్తులులు గాను, పిమ్మట కొందరిని ప్రవక్తలు గాను, పిమ్మట కొందరిని బోధకులు గాను, అటు పిమ్మట కొదరిని అద్భుతములు చేయువారిని గాను, కొందరిని ప్రభుత్వములు చేయువారిని గాను, కొందరిని నానా భాషలు మాటలాడువారిని గాను నియమించెను." కాని మనం ఈ లేఖన భాగం అలాంటి విషయమేమీ బోధించుట లేదని అందుము. సంఘములో ఇప్పుడు అపోస్తులులు లేరు. అలాంటప్పుడు సంఘమునకు మిగిలిన కార్యములు, వరములు అంటూ మనం ఎందుకు ఏర్పరచుకోవాలి. ఈ దినములలో అలాంటి ప్రత్యేక వరములు ఎందుకు లేవంటే అపోస్తులులు ఇప్పుడు లేరు కనుక. దాని తర్వాత వచనంను మనం గమనిస్తే "అందరు అపోస్తులులా? అందరు ప్రవక్తలా? అందరూ బోధకులా? అందరు అద్భుతములు చేయువారా? ఈ భాగమును పరిశీలిస్తే నిజమైన విశ్వాసమునకు సూచనలుగా ఈ ప్రత్యేక వరముల అవసరత లేదని గమనించగలము. ఎందుకనగా తొలి సంఘములో కూడా అందరికి వరములు లేవు. I కొరింథీ 12:4-10 చూడండి. విశ్వసించువారి వలన ఈ సూచక క్రియలు జరుగుతాయని ఏసు చెప్పారు. ప్రతి నిజమైన క్రైస్తవుని విశ్వాసము యొక్క గొప్పతనము వలన ఈ సూచనలు వారి సువార్త శ్రమ నుండి వారి తలం పులను స్థిరపరచుటకు కలిగినవని ఆయన చెప్పుచున్నారు.

సంఘమునకు ఈ అద్భుతమైన వరములు అవసరమైతే , 1800 సం॥ల పాటు సంఘము వాటిని ఎందుకు కలిగి యుండలేదు? ఆ కాలములో జరిగిన కొన్ని సంఘటనలు నమ్మదగినవో, కావో ప్రశ్నార్ధకముగా ఉన్నాయి. మరియు భిన్నాభిప్రాయములకు లోనైనవి, మరియు ద్వితి. కాం. 13:1-4 యొక్క పరీక్షకు గురి కాలేదు. " ప్రవక్తయే గాని కలలు కనువాడే కాని నీ మధ్య లేచి నీ ఎదుట సూచక క్రియనైను మహత్కార్యమునైనను చేసి నీవు ఎరుగని ఇతర దేవతలను అనుసరించి పూజింతము రమ్మని చెప్పిన యెడల అతడు నీతో చెప్పిన సూచక క్రియగాని, మహాత్కార్యము గాని సంభవించినను ఆ ప్రవక్త మాటలను కలలు కనువాని మాటలను వినకూడదు. ఏలయనగా మీరు మీ దేవుడైన యెహోవాను మీ పూర్ణహృదయముతోను మీ పూర్ణాత్మతోను ప్రేమించుచున్నారో లేదో తెలిసికొనుటకు మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు." ప్రస్తుతము పెంతెకొస్తు వారి యొక్క ఆధారములుగా రుజువులుగా ఉన్న చారిత్రక సంఘటనలలో ముఖ్యమైనవి ఈవిధముగా ఉన్నాయి. టెర్టలియన్ ఈ ఆధునిక భావము గల వారిని భాషలు మాట్లాడుట వంటి సూచనలు చేయవలసినదిగా సవాలు చేశారు. కాని టెర్టలియన్, ఒక పర్వత భూభాగమునకు చెందినవాడు. పవిత్రమైన ఆనందముతో కూడిన మతమునకు చెందినవాడు, అయితే అది 2వ శతాబ్ధిలో వర్ధిల్లి 6వ శతాబ్ధిలో అంతమైపోయింది. జెసూట్ మిషనరీ అయిన ఫ్రాన్సిస్ గ్జేవియర్ జపనీయులతో ఆశ్చర్యకరముగా వారి స్వంత భాషలో మాట్లాడినట్లు చెప్పబడుతుంది. కాని గ్జేవియర్ దీనితో విభేదిస్తూ ఆ భాష ను నేర్చుకోవడానికి తను చాలా కష్టపడవలసి వచ్చినట్లు చెప్పారు. 1700 సం॥ పూర్వార్ధములో దక్షిణ ఫ్రాన్స్ దేశమందు అప్పుడు విడువబడునటువంటి హ్యూగ్‌నాట్స్ (ద్వేషంతో నున్న ఫ్రెంచ్ ప్రొటస్టంట్స్) ఉన్నారు. కాని 1708లో డా. హెమ్స్ మరణం నుండి తిరిగి లేచునను ప్రవచనం నెరవేరనందువలన ఆ ఉత్సాహం అవమానం పాలైంది. 100 సం॥ ల తర్వాత స్కాట్‌లాండ్‌లో ఇర్వింగైట్స్ (కేథలిక్ అపోస్టలిక్ చర్చి body ) లేచినారు. కాని వారిలో కొందరు భాషలలో మాట్లాడినారు. తర్వాత దేవుని ఆత్మ ద్వారా వారు మట్లాడలేదని ఒప్పుకొనినారు. వారు ఫలించినప్పటికి, స్వార్ధపరులుగా విడిపోయి, ఒకరినొకరు దురాత్మలని

నిందించుకొనిరి కనుక అపోస్తలుల దినముల నుండి నమ్మకమైన పెంతెకొస్తు ఉద్యమము లేదు. స్టాగ్ ఈ పరిస్థితిని సరిగా అంచనా వేస్తూ,

> పరిశుద్ధాత్మ కార్యములకు చక్కని సాక్ష్యముంటే, దానికి
> ఆమోద యోగ్యముకాని, అవాంతరముతో కూడిన
> చరిత్ర ఎందుకుంది? మరల, అది పెంతెకొస్తుల కార్యములకు
> సూచనయైతే, అది క్రమముగా ఎందుకు జరుగదు మరియు
> అనేక శతాబ్దముల క్రైస్తవ చరిత్రలో ఎందుకు
> తగ్గిపోతుంది? సంఘకార్యముల వలన అది అణచివేయ
> బడుతుందనడానికి స్పష్టమైన ఆధారం ఎప్పుడూ గమనించబడలేదా? 10

ఈ ప్రత్యేక వరము నిజమైన క్రైస్తవత్వమునకు రుజువులైతే, అప్పుడు మనం I కొరింథీ 14:22 ను ప్రక్కన బెట్టవలసి యుండును. "కాబట్టి భాషలు విశ్వాసులకు కాదు అవిశ్వాసులకే సూచికమై యున్నవి. ప్రవచించుట అవిశ్వాసులకు కాదు విశ్వాసులకే చూచకమై యున్నది." పెంతెకొస్తువారు సూచిక క్రియలు అడగుచూ, ప్రత్యేక శక్తిని చూపించిన వారిని మాత్రమే వారి పూర్తి సభ్యులుగా అంగీకరించుట తప్పు. మన యొక్క రక్షణ మన శక్తి నుండి పుట్టదు కాని వాక్యం నుండి, అనగా సువార్తలోని క్రీస్తు యొక్క ఖచ్చితమైన వాగ్దానము వలన కలుగును అలాంటి వరములు అందరికి వాగానం చేయబడిన నిజమైన లేక "సంపూర్ణమైన" సువార్తలోని భాగమని ఎంచబడితే, పరిశుద్ధతలోని ఉన్నత స్థితి అని ఎంచితే, అది తప్పు. క్రొత్త నిబంధనలోని అలాంటి వరము సువార్తకు సాక్ష్యములు మాత్రమే గాని సువార్తకు అనుబంధములు కావు.

కనుక మనం పెంతుకొన్తును ఆసక్తికరంగా సమర్థిస్తూ అంగీకరించినట్లయితే, నిర్లక్ష్యపెట్టినను, సందేహపడినను, ప్రశ్నించిననూ, వ్యతిరేకించిననూ, అది పరిశుద్ధాత్మను మనం వ్యతిరేకించినట్లుగాను, మనం పాపం చేయుట లేదు, కాని క్రీస్తు ఆజ్ఞలైన "ఆత్మలను పరీక్షించుడి" మరియు "ఎవడును నీ కిరీటంను అపహరించకుండునట్లు, నీకు కలిగిన దానిని గట్టిగా పట్టుకొనుము "అనువాటిని మనం అనుసరించినవారమవుతాం.

## II శరీర స్వస్థత అనునది వాగ్దానం చేయబడిన విశ్వాసలకు అవసరం కాదు.

"చతుర్ముఖ సువార్తకు మూలమైన విషయం స్వస్థత అను మరొకటి. కాని బైబిల్ లోని అనేక భాగములను వ్యతిరేకించు తప్పుడు విషయము. అంత్యదినము క్రీస్తు విశ్వాసులను "నేను వ్యాధిగ్రస్తుడనై యున్నప్పుడు మరియు చెరసాలలో ఉన్నప్పుడు నన్ను పరామర్శించితిరా? అని ఎందుకు అడుగును? మత్తయి 25. " స్వస్థపరచారా" అని ఎందుకు అడుగుట లేదు, పౌలు "వ్యాధిగ్రస్తుడిగా ఉన్న త్రోఫిము ను విడచివచ్చితిని " అని ఎందుకు చెప్పుచున్నాడు ? అతనికి స్వస్థపరచు శక్తి ఉంటే అలా ఎందుకు అడుగుచున్నాడు ? స్వస్థత అనునది శ్వాశ్వతముగా స్థిరపరచబడు సంగతి కాదు. అది అందరికి అను గ్రహింపబడునది కాదు అనేదే దీని జవాబు.

యాకోలు 5 అందున్న భాగము "మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనే రాని అతని కొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును. ప్రభువు అతని లేపును....." చూస్తే, దీని విషయమేంటి? అ భాగమును పరిశీలిస్తే, స్వంత సంఘపు పెద్దలను పిలిపింపవలెను, రెండవదిగా, చేతులుంచుట వలన లేక స్వస్థపరచు శక్తిగల వ్యక్తి వలన స్వస్థత కలుగుట కాదు. మూడవదిగా, నూనెతో అభిషేకించుట అనునది స్వస్థత శక్తితో చేసే ప్రత్యేక కార్యము కాదు. కాని పూర్వము వ్యాధిగ్రస్తుల కొరకు ప్రార్థించుటకు ఒక నియమిత పద్ధతి. ఇది గొప్ప గ్రీకు వైద్యుడైన గాలన్ ఏర్పాటు చేసిన పద్ధతి. ఇది తరచుగా గాయముల విషయములో ఉపయోగించబడినది. లూకా 10:34, యెష 1:6; ఆధునిక కాలంలో ఔషధము నుపయోగించుట దీనికి సమానమైనది.

దైవిక స్వస్థతను జరిగించువారు తరచుగా రుణము చెల్లించుటను గూర్చి చెప్పుచూ, క్రీస్తు మన పాపపరిహారమంతయు చేసెను. "అతడు మన దోషములను భరించెను........ ఆయన గాయముల ద్వారా స్వస్థత కలుగును." B.B. వార్‌ఫీల్డ్ వివరించిన దేమనగా

అటువంటి ఆలోచనలు మనలను తీవ్రమైన తప్పుల శ్రేణిలోనికి లాగి మోసపరుస్తాయి. మనకు మారుగా క్రీస్తు మన రోగములను భరించెను కనుక క్రైస్తవులు వాటిని భరించనక్కరలేదు. క్రైస్తవ ప్రపంచము నుండి రోగమంతయు పారద్రోలబడాలి, కాని వ్యాధిగ్రస్తులు కూడదు అని వారు ఆపాదిస్తారు. ఒక వేళ అలా జరిగితే, వ్యాధి అనునది పాపమునకు రుజువు మాత్రమే కాదు, కాని మన బదులుగా బలియైన మన విశ్వాసమును రక్షించు క్రీస్తుతో ఐక్యపరచే మన విశ్వాసము లేమి వలన కూడా అని వాదించుదరు.

కనుక ఏ వ్యాధి గ్రాస్తుడు కూడా రక్షించబడిన వ్యక్తి కాదు. వారు వ్యాధి మరియు లోపటి దుష్టత్వము రెండూ పాపము యొక్క ఒకే రకమైన పరిణామములుగా ఎంచుచున్నారు. క్రీస్తు పరిహారము చెల్లించి పాపమును తీసివేయుట వలన, పాప పరిణామమైన వ్యాధి వెంటనే పూర్తిగా తీసివేయబడు విధముగా, లోపలి చెడుతనము కూడా పరిశుద్ధపరచబడి ఒక్కసారిగా తీసివేయబడవలెను. క్రైస్తవుడెవడను పాపికాలేడు. ఆ విధముగా మనము "పరిపూర్ణత" కలిగిన వారము. 12

పరిపూర్ణత అనునది, మనకు తెలిసినట్లుగానే క్రీస్తుకు విరోధమైన తప్పు. యోహాను 3:2 "అనేక విషములలో మనమందరము తప్పిపోవుచున్నాము."

స్వస్థపరచువారిని చూస్తే ఆశ్చర్యకరముగా ఉంటుంది వారు ఆ శక్తితో నిండి ఉండి, ప్రేమ గల ఆత్మ కల్గియుంటే వారు హాస్పిటల్స్‌ను ఖాళీ చేయుటకు ఎందుకు వెళ్ళరు ? వ్యాధి గుర్తించువారుగా వారికి డాక్టర్ నందు అంత నమ్మకమెందుకు? స్వస్థపరచుటకు వారిని ఉపయోగించుకొనుట ఎందుకు?

## III అద్భుతములు దైవత్వమున రుజువు చేయవు, కాని సందేహ పరుస్తాయి.

ఈ సత్యము లేఖనమునుండి స్పష్టమవుతుంది. మనం ఇప్పటికే అబద్ధ ప్రవక్తలు అద్భుతములు, సూచక క్రియలు చేసి విశ్వాసులను ప్రక్కదారికి మళ్ళించడంను గూర్చి ద్వితి. కాం 13లో చూశాంమోషే చేసిన అద్భుత కార్యములు ఈజిప్టు యాత్రికులైన James & Jambers కూడా చేశారు. అంత్యదినమున ఏసు "ఆ దినమున అనేకులు నన్ను చూచి -ప్రభువా, ప్రభువా మేము నీ నీమమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదు? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు - నేను మిమ్మును ఎన్నడును ఎరుగును; అక్రమము చేయువారలారా నాయొద్ద నుండి పొండని వారితో చెప్పుదును. మత్త 7:22-23 ఇంకా ఆయన "అబద్ధపు క్రీస్తులుకు అబద్దపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహత్కార్యములను కనుబరచెదరు. ఇదిగో ముందుగా నేను మీతో చెప్పియున్నాను." అని మత్త 24:24-25 లో చెప్పారు.

అద్భుతములు అనునవి సరియైన సంఘము లేక పరిపూర్ణ సిద్ధాంతమునకు రుజువు కావు, ఎందుకనగా వాటికి దేవవునితో కాక మరేదైనా కారణం ఉండొచ్చు. అవి సహజమైనవి కావచ్చు, లేక సాతాను క్రియలు కావచ్చు. ఆశ్చర్యకార్యములు చేయువారి అద్భుతములన్నియు చాలా వరకు స్వస్థతలే, (ప్రస్తుత దినములలో ప్రకృతిమీద అద్భుతములు అయిన తుఫానును ఆపివేయుట, నీటిని శుద్ధిచేయుట యోహ 14:12 వంటివి ఎవరూ చేయడం లేదు. విభిన్న మతాలైన క్రైస్తవ్యము, రోమన్ చర్చ్, బౌద్ధమతముచేయు స్వస్థతలు ప్రజలను సమానంగా ఆకర్షిస్తున్నాయి, బహిరంగంగా దైవిక కార్యములకు, సాతాను క్రియలకు భేదం తెలిపెడి మార్గంలేదు. వాక్యమే ఏది ఎలాటిది అని తెల్పగలదు. సూచక క్రియ వాక్యానుసారంగా ఉంటే అది సరియైనది లేనియెడల అది దేవుని వలన కలిగినది కాదు. వాక్యమే ఆ అద్భుతమునకు సాక్ష్యమివ్వాలి కాని వేరే మార్గం లేదు. సందేహపరులకు ఆయన అద్భుతములను గూర్చి ఏసు" అయితే యోహాను సాక్ష్యముకంటె నాకెక్కువైన సాక్ష్యము కలదు; అదేమనిన, నేను నెర వేర్చుటకై తండ్రి యే క్రియలను నాకిచ్చియున్నాడో, నేను చేయుచున్న ఆ క్రియలే తండ్రి నన్ను పంపియున్నాడని నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి." అని చెప్పెను. కనుక అద్భుతములు వేటిని రూఢి పర్చలేవని మేం చెప్పడం లేదు. వాని వాక్యాధారం లేకుండా, అవి వేటినీ రుజువు చేయలేవని, మాత్రం చెప్పగలము సిద్ధాంతం లేఖనంతో ఏకీభవించినట్లయితే అవి దైవిక అద్భుతములు. క్రీస్తు సిద్ధాంతము లేఖన సంబంధమైనది. ఆయన క్రొత్త సిద్ధాంతములను కనుగొనలేదు.

శతాబ్దముల తరబడి జరిగిన అద్భుతమైన ఆశ్చర్యకార్యములు కొన్ని ఉన్నాయి. రోమన్ సంఘము పోటీతత్వమును నడిపిస్తుంది. వేల కొలది మంది అన్నిరకముల వ్యాధిగ్రస్తులు స్వస్థపడిన స్థలములు (సమాధులు, altar మొ॥) అనేకం వారికున్నాయి. వారికి మోసకరమైనదని ప్రకటించబడినప్పటికి స్వస్థతలు చేయుచున్న Lasallete కూడా ఉంది. పరిశుద్ధ జలముతో, పరిశుద్ధుల భస్మముతో చేయుస్వస్థతలు వారికున్నాయి. వారికి ప్రత్యేకంగా శుక్రవారంలు లేక మంచి శుక్రవారం మాత్రమే కనిపించు రక్తసిక్తమగు గుర్తులు లేక గాయములు చేతులలోను, పాదము లలోను, తల చుట్టునూ ఉంటాయి. ఇలాంటి అనేక వందల కొలదీ అద్భుతములు వారికి ఉన్నాయి. కాని అటువంటి గాయముల గుర్తులు కలుగు వ్యక్తుల చెడు ప్రవర్తన వలన రోమన్ సంఘము వారినుండి వెనక్కు వెళ్ళింది. పోప్ సంబంధిత అద్భుతాలు కొన్ని సిలువ గుర్తులు, మత సంబంధ పదములు, యుగములు, జ్యోతిష్యము లేక అనేక సిలువలు, క్యాండిల్స్ వంటి వాటిని ఆపాదించిన మంత్రయుక్తమైనవి అనగా సాతాను సంబంధమైనవి. ఇతర అద్భుతములు కేవలం నమ్మదగినవి, సిగ్గుకరమైనవి. కొన్ని బుద్ధి హీనముగాను, అమాయకముగాను ఉన్నాయి. చాలామంది విగ్రహారాధన, మూఢ నమ్మకం, తప్పుడు ఆరాధన అనగా కన్యమేరీని పూజించుట వంటివి చేస్తున్నారు. ప్రాథమిక విశ్వాసమును రూఢిపరచు అద్భుతములు ఉన్నప్పటికీ, సరియైన క్రైస్తవ సేవా కార్యములలో కొందరు వెలిగింపబడనివారు ఉన్నారు. కేవలం ఇవి మాత్రమే సరియైన క్రైస్తవ అద్భుతములు. 14

ఇంకా ఆకర్షణీయమైన అద్భుతములను మనం పరిశీలించినట్లయితే, మృతులైన పరిశుద్ధుల దేహములు చాలా సం॥ పాటు చెడిపోకుండా ఉండుట, లేక కనీసం కొన్ని అవయవములయినా చెడిపోకుండా ఉండుట గమనిస్తున్నాం. Lourder కు చెందిన బెర్నాడెట్ దేహం ఒక ఉదాహరణ. ఆమె వ్రణములతో నిండిన దేహంతోనే చనిపోయింది. కాని 30 సం॥ తర్వాత ఆమె దేహం స్వస్థపడింది కాని కుళ్ళిపోలేదు. ఇది రోమన్ సంఘము సరియైనదని రుజువు చేస్తుందా? కాదు. అలాంటి విషయము పరిశుద్ధులు కాని వారి విషయంలో కూడా జరిగింది. 15 మరియు రోమ్ లేఖనములలో విబేధిస్తుంది.

అద్భుతము చేయుట అనునది చేయువారి పరిశుద్ధతకు రుజువు కాదు. నేను ఈ సం॥ వార్తాపత్రికలలో 2 సార్లు స్వస్థపరచువారు మద్యపానము వలన మరణించుటను గూర్చి వ్రాయబడిన విషయములు జ్ఞాపకం చేసికొనుచున్నాను. అందువలన ఏసు"అక్రమము చేయువారలారా,నా యెద్దనుండి తొలగిపొండ"ని చెప్పున్నారు.

గట్టి విశ్వాసం గలవారి మధ్య ఈ సూచన క్రియలు ఎందుకు జరుగుట లేదు. అక్కడ ఏమైనా పొరపాటు ఉందా? మొట్టమొదటి విషయము నింద వేయుట నిజం కాదని చెప్పవచ్చు. అవసరమైనప్పుడు మాత్రం కొన్ని అద్భుతములు జరిగాయి. మార్టిన్ లూథర్‌కు విటెన్ బర్గ్‌లో ఒకసారి విషం ఇచ్చారు కాని ఆయన మరణించలేదు.16

దీనికంతటికీ అద్భుతములు, సూచక క్రియలు మన మధ్య సాధారణముగా ఎందుకు జరుగుట లేదు అనుదానికి మంచికారణములున్నవి.ఒక కారణం ఏమనగా మన సిద్ధాంతము క్రొత్తది కాదు కనుక ఎటువంటి అద్భుతములు అవసరం లేదు. మనం అపోస్తులుల వాక్యం మీదను, అపోస్తులుల అద్భుతముల మీదను ఆనుకొనువలెను. రుజువుల కొరకు క్రొత్త అద్భుతములు అవసరం లేదు. మనం అద్భుతములు ఇదివరకు ఎక్కడ జరిగాయో, ఆ పరిశుద్ధ సంఘము యొక్క అదే శరీరం యొక్క భాగస్థులమై యున్నాము. ఆ శరీరము మరల మరల రుజువు చేసికొనవలసిన అవసరం లేదు.

రెండవ కారణం ఏమనగా ఈ లోకాంతము వరకు సత్యము రుజువు చేయబడవలెనని, బలపర్చవలెనని ఎటువంటి వాగ్దానం బైబిల్‌లో లేదు.

యదార్ధముగా చూస్తే, దీనికి వ్యతిరేకమైనదే చెప్పబడింది.అంత్య దినములలో అబద్ధపు క్రీస్తులు వస్తారనియు, వారిలో గొప్పవాడు అంత్యక్రీస్తు అనియు ఏసు చెప్పారు."వానిరాక అబద్ధ విషయమైన సమస్తబలముతోను, నానావిధములైన సూచక క్రియలతోను, మహత్కార్యములతోను" II థెస్స 2:9. ప్రకటన 13:13 లో కూడా అనే విషయం వ్రాయబడింది. "అది ఆకాశము నుండి భూమికి మనుష్యుల ఎదుట అగ్ని దిగివచ్చునట్టుగా గొప్పసూచనలు చేయుచున్నది. కత్తి దెబ్బ తినియు బ్రతికిన యీ క్రూరమృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచు, ఆ మృగము ఎదుట చేయుటకు తనకియ్యబడిన సూచనలవలన భూమివాసులను మోసపుచ్చుచున్నది.

ఈ లోకంలో అసత్య అద్భుతములు విశ్వాసులకు పరీక్ష వంటిది.మోషే ద్వితి.కాం.13:3 లో "అతడు నీతో చెప్పిన సూచక క్రియగాని మహత్కార్యము గాని సంభవించినను ఆ ప్రవక్త మాటలను కలలు కనువాని మాటలను వినకూడదు. -----మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు.మనం అద్భుతములను వెంబడించుదుమా? లేక మనం విడచిపెట్టవలసిన, మనలను మోసపుచ్చు అద్భుతములను గూర్చి హెచ్చరించిన ఆయన మాటలను వెంబడించుదుమా? మూఢ భక్తి నాయకుడైన మాక్సిమస్ 600 A.D. నందు చెప్పారు -"అంత్య క్రీస్తు కాలంలో, మంచివారు అద్భుతములు చేయరు మరియు అప్పుడు స్థిరత్వము కనబడుతుంది. 17 లూథర్ సమకాలీనుడైన గెర్సెన్ "ప్రస్తుతము చాలా అద్భుతములు అనుమానాస్పదముగా నున్నవి.మీరు నమ్మినట్లయితే,పూర్వం జరిగిన అద్భుతములు సరిపోతాయి.18 ఈ ప్రకటనలు లేఖన సంబంధమైనవి. లూకా 16లో ఏసు "మోషేయు- ప్రవక్తలును చెప్పిన మాటలు వారు వినినియెడల మృతులలో నుండి ఒకడు లేచినను వారు నమ్మరని అతనితో చెప్పెను." మరియు రూపాంతర పర్వతము మీద ఏసు యొక్క మహిమను చూచిన పేతురు కూడా "ఇంత కంటె స్థిరమైన ప్రవచన వాక్యము మనకున్నది." II పేతురు 1:19 అందు చెప్పెను.

## IV ప్రవచనములు వచ్చినట్లైతే, లేఖనములను జాగ్రత్తగా పరీక్షించి చూడాలి.

నాకు తెలిసినంతవరకు గట్టి సంప్రదాయ భక్తి ఉన్న సంఘములలో శతాబ్దముల తరబడి ప్రవచనములు కలుగలేదు, కాని ఇతర సంఘములలో వచ్చాయి. వాటిని దేవుని వాక్యము ద్వారా సులభముగా పరీక్షించవచ్చు. త్వరగా కాని, తర్వాతకాని ప్రవక్తలు వారికిష్టమైన చెడు బోధను చెప్పుట తమంతట తాముగా విడచిపెడతారు. నా స్వంత అనుభవంలో ఎంతో ఆనందంను కలిగించు ఒక రికార్డు చేయబడిన ప్రవచనమును గూర్చి సాక్ష్య మివ్వగలను. అదే మనగా ఈ మిలీనియం ప్రారంభంలో భూమి మీద నున్న విశ్వాసులందరు హఠాత్తుగా కొనిపోబడుదురు అని కాని అది అసత్యమైనది, బైబిల్‌కు విభేదించునది. 2 సం॥ తర్వాత అదే ప్రవచనం Ft. వేన్ పట్టణం Ind లో గొప్ప ఆధ్యాత్మిక ఉత్తేజము కల్గునట్లుగా 1962లో లేక 1963లో నో చెప్పబడింది. అదెన్నడునూ కలుగలేదు. ఆ ప్రవక్త అబద్ధికుడని స్పష్టమగుచున్నది.

**VI. పరిశుద్ధాత్మ వలన భాషలు మాట్లాడుట కలిగిననూ I కొరి 12:28,29; అది సాతాను వలన కూడా కలుగును. I తయో 4:1; లేక లోపల దుష్టత్వముతో నిండిన మనుష్యాత్మ వలన కూడా కలుగును.**

ఇక్కడ వివరణకు సంబంధించిన ప్రశ్న కలుగుతుంది. మనం చెప్పుకున్నట్లుగా I కొరి॥లో ఉన్న భాషలు అపోస్తులలకాలంలో ఉన్న భాషలు ఒకటేనా ? ఒకటే అయితే అప్పుడు మనం మృదువైన, సులభమైన భాషలో మాట్లాడుట ద్వారా వ్యవహరించుచున్నామన్న మాట. కాని ఇతర అన్య భాషలో ఇది ప్రస్తుత కాలంలో మాట్లాడు భాషలను గూర్చినది కాదు. ఇందుకు విరుద్ధముగా అసమర్ధమైన ఆరోపణలు బదులుగా ఉన్నాయి. స్టాగ్ రికార్డు చేసిన భాషలు కొందరు భాషా నిష్ణాతులచే విశ్లేషణ చేయించగా వాటిలో ఏ భాష లేదని కనుగొన్నారని వివరించారు.

కొరింథులో మాట్లాడిన భాషలు అపో.కా.లో మాట్లాడిన భాషల వంటివి కాకపోతే ఎవరైనా దేవుని ఆత్మచే నింపబడదురు అనుటకు వాటిని. ఉపయోగించుట రజువు కాదు. పరిశుద్ధాత్మ వలన కాక మరే విధంగానైనా భాషలు కలిగి ఉంటాయి. అంత్యక్రీస్తుకు చెందిన వారైనా Gnostics (ఆత్మజ్ఞాన మర్మీమును ఎరుగుదమని చెప్పుకొనువారు) అలాంటి మాటలు, భాషలు వాడినారు. 20 ఇరెనాయస్ - మార్కీస్ అను అతడు ఒక స్త్రీ మీద అశుబాద్ధాత్మను కుమ్మరించి, ముఖస్తుతి చేస్తూ ఆమె తన్ను తాను ఒక ప్రవక్త్రిగా భావించేవరకు ఆమెపై ఊదాడు. క్రాంవెల్ కాలంలో ఇంగ్లండ్ నందు అభివృద్ధి చెందిన, రాంటర్స్ అనువారు అ మర్యాదస్థులని ఆరోపణలు పొంది నప్పటికీ, వారు కూడా భాషలలో మాట్లాడుదరు. క్వాకర్స్ మరియు మెథడిస్ట్స్ నందు కూడా భాషలు చూస్తాం మరియు భార్యల కులమును  అనుసరించు షేకర్స్ కూడా భాషలు మాట్లాడారు కాని మోర్మన్స్ మాత్రం కాదు (మోర్మన్ 9:7) 21. డెన్మార్క్ దేశస్థుడైన పీటర్ ఫ్రూచెన్ గ్రీన్‌లాండ్ నందు ఏ మతస్థులు కాని ఎస్కిమోల మధ్య నివసించెను. ఒక మత కార్యక్రమమునందు వారిలో కొంతమంది ఒక క్రొత్త భాషలో మాట్లాడుట వినెను. అతడు "భాషలలో మాట్లాడుట అనేది ఏమైనా ఉంటే అది నేను విన్నాను. కాని ఆ కాపరి  కోమాలో ఉన్నట్లుగా ఉంది, కళ్ళు తెరచి, ఫ్రూచెన్ వైపు చూచి నవ్వి "అబద్ధం, అంతా మాయమైపోతుంది" అన్నాడు "22 చివరిగా H.A. ఐరన్‌స్తడ్ యొక్క పరిశీలనను గమనించినట్లైతే, పెంతెకొస్తులు తాము భాషలు మాట్లాడితే అవి దేవుని నుండి కలిగినవనియు, ఇతరులు మాట్లాడితే అవి సాతానీయమైనవనియు గట్టిగా చెప్పుదురు. ఆ విధంముగా వారు ఒకరి నొకరు తిరస్కరించు కొందురు.

భాషలు మాట్లాడుట అంతయు సాతాను వలన మాత్రమే కల్గిన దనియు, లేక మరోవిధంగా కలిగినదని చెప్పుటకు మేం సిద్ధంగా లేము, చూడగా అవి మనుష్యుని లో నుండే కలుగుచున్న వనిపిస్తుంది. మనస్సును గూర్చి అధ్యయనం చేసే విద్యార్థుల విశేషణను బట్టి చూస్తే "విభజించబడిన భాషగా" గుర్తించబడినది 23, మాటలు క్రమ పద్ధతిలో లేకుండా విడి విడి శబ్ధములు పదే పదే ఉచ్ఛరించుట ద్వారా ఏర్పడు చున్నవి. భాషలలో మాట్లాడిన ఒక పెస్బిటేరియన్ మాటలలో చూస్తే, "ఇది తనను తానుగా ఇచ్చుకునే సూచనలు పవిత్రముగా మలచుకొనుట, అవును, కాని లేఖనముల మూలంగా కాకుండా, తప్పుగా" 24 అది ఆత్మానుసారమైన పద్ధతి కాదు కాని, ప్రభావితం చేయబడిన మనిషి యొక్క ప్రతిక్రియ,  కావచ్చు బహుశా ప్రత్యేకంగా ఈ కాలంలో ప్రజలు వేరే ప్రాంతంలో మతమును గూర్చి మాట్లాడునప్పుడు కాని, ప్రజలు అసౌకర్యముగా ఉన్నప్పుడు కాని లోపల అణచి ఉంచబడిన, మండుచున్న ఆవేశములు కావచ్చు.

పరిశుద్ధుడైన పౌలు భాషల వరమును గూర్చి చాలా పెద్ద విభాగముగ అనగా I కొరింథీ లో 2 అధ్యా॥లు కన్న ఎక్కువగానే వ్రాసి యున్నాడు. ఎందుకంటే భాషలు అనునది ఎంత చిన్న వరమో తెల్పుటకు అలా చేసినాడు. భాషలు వాడుటను పూర్తిగా ఆపివేయమనలేదు కాని, అవి ఎంత అల్పమైనవో, వాటి అంతమెలా ఉండునో తెల్పును. కొరింథీ సంఘము సమస్యాత్మకమైన సంఘము (3:1-3) క్రమము లేనివారుగాను (14:23) పిలుస్తున్నారు. మరియు అక్కడ లైంగిక పాపము, దూషణ, గర్వము, వాదించుకొనుట వంటి పాపములున్నవి. వీరు భాషలు మాట్లాడేవారు మరియు వాటిని గూర్చి గర్వించెడివారు. పౌలు వారి భాషలు సంఘసహవాసమును భయ పెట్టుననియు గర్విము పెంచి, అవిశ్వాడులపై ఉన్న వారి ప్రభావమును పాడు చేయుననియు హెచ్చరించెను. కేవలం అసూయ, గర్వము పోటీతత్వము మాత్రమే వారి భాషల వలన వృద్ధి చెందుతాయి.

భాషలు ముఖ్యమైన వరముకాదు. ఏసు ఎన్నడూ భాషలలో మాట్లాడలేదు. నమ్మని వారిని మార్చుట కొరకు పౌలు ఇంకా బలమైన ప్రవచనం చెప్పాడు (14:24). తిమోతి మరియు  తీతు పత్రికలలో సంఘకాపరికి ఉండవలసిన లక్షణములలో ఈ వరమునకు స్థానమివ్వలేదు. I కొరింథీ 12 అధ్యా భాషలు అన్నిటికి చివరిగా ఉన్నది. ఎందుకనగా అది చాలా అస్పష్టమైనది కనుక, ముఖ్యమైనది కాదు కనుక మరియు ఆత్మపరిపూర్ణతకు ప్రతిరూపం కాదు. రోమా 12:6-8 మరియు ఎఫెసీ 4:11-12లలో సంఘమున కివ్వబడిన ఆత్మ వరములలో భాషలు అనునది లేదు. గలతీ 5లోని ఆత్మ ఫలములలోనూ లేదు. భాషలు మాట్లాడుట యందు ఆసక్తిని కనబరచుటకు బదులుగా వారు" ఉన్నతమైన వాటిని అపేక్షించమని చెప్పారు (12:31) భాషల కర్తము వివరించనట్లయితే భాషలు చాలా నిరుపయోగమైనవి. (14:27) అని ఒక వ్యక్తి ఎంత మాత్రము విలువైనవి కావు. పౌలు "లేని యెడల నీవు ఆత్మతో స్తోత్రము చేసినప్పుడు ఉపదేశము పొందనివాడు నీవు చెప్పుదానిని గ్రహింపలేడు గనుక నీవు కృజ్ఞతాస్తుతులు చెల్లించినప్పుడు - ఆమెన్ అని

వాడేలాగు పలుకును? హోకెమా "మనం అర్థం లేకుండా ప్రార్ధిస్తే, మనం నిజంగా ప్రార్ధిస్తున్నామని ఎలా తెలుస్తుంది? ప్రార్ధించుట నేర్పమని శిష్యులు అడిగినప్పుడు ఏసు చాలా అర్థవంతమైన మాదిరి ప్రార్ధనను నేర్పాడు. వారిని క్రొత్త భాషలో ప్రార్ధించుమని వారికి సలహా ఇవ్వలేదు ఆయన" 25 అన్నాడు. మనం ప్రార్ధనలో బలహీనులమైతే, మనం మన కొరకు ఏ భాషలోనూ ఉచ్చరింప శక్యము కాని మూలుగులతో విజ్ఞాపన చేయగల పరిశుద్ధాత్ముని సహాయం కోరవచ్చు, రోమా 8:26 మరియు చివరిగా దయ భాషల కన్న ముఖ్యమైనది పౌలు చెప్తున్నాడు ప్రేమ లేకుండా భాషలు మాట్లాడు వ్యక్తి వ్యర్థము.

కొత్త నిబంధన కాలపు ఇతర అద్భుతంలతో పాటు దేవుడు భాషలు కొనసాగునని లేక నూతన పర్చుబడునని వాగ్యనము చేయలేదు కాని అందుకు విరుద్ధంగా అవి నిలచిపోవునని చెప్పెను. "ప్రేమ శాశ్వత కాలముండును. ప్రవచనము లైనను నిరర్ధకములగును; భాషలైనను నిలచిపోవును; జ్ఞానమైనను నిరర్ధకమగును." తరువాతి వచనాలలో పౌలు జ్ఞానమును, ప్రవచనములను నిరర్ధకమై పోవును కాని, నిత్యత్వము యొక్క పరిపూర్ణత మాత్రమే నిలచియుండును. కాని అతడు భాషల గూర్చి ఆవిధముగా మాట్లాడుటలేదు. ఇతర విషయములన్ని ఈ జీవితంలో సశేషంగా మిగిలిపోయినప్పటికీ భాషలు మాత్రం ఆగిపోవని చెప్పుచున్నాడు. మరియు అవి ఆగిపోయినవి. అపోస్తులుల కాలం తర్వాత భాషలు నిలచిపోవుట మనం చూశాం మరియు ఎవరైనా తర్వాతి దినములలో అని మరల ఉనికి లోనికి తేబడినవని గట్టిగా చెప్పినట్లైతే, అతడు బైబిల్ ద్వారా దానిని రుజువు చేయవలెను, ఏమైనా దానికి రుజువు లేదు. యోవేలు 2:28 - దీనిని రుజువు చేయు మూలవాక్యం. వాక్యము నందు అంత్యదినములలో మనుష్యులందరి మీద ఆత్మ కుమ్మరింపబడునని వ్రాయబడి ఉంది. కాని ఇక్కడ ఆ వాక్యం ఆమోదించబడదు. పేతురు అది పెంతెకొస్తు దినమందు నెరవేరెనని మనకు చెప్తున్నాడు మరియు భాషలను గూర్చి ఒక్క మాట కూడా అక్కడ ఉటంకించబడకుండుట మనం గమనిస్తున్నాం.

చాలా మంది భాషలు సెక్యులరిజంను తొలగించి, ఆత్మీయ ఉజ్జీవమును కలిగించి, విడిపోయిన క్రైస్తవులను ఐక్యపరచునని మరియు బలపరచునని వాదించుదురు. 26 కాని యదార్ధత వేరుగా నున్నది. పెంతెకొస్తు ఉద్యమము కొన్ని చేదు ఫలములను అందించింది. "సంఘమును విడగొట్టు భయంకర ప్రయత్నము, అనైతికత, అపవిత్రత సంఘమంతటను బలవంతముగా ఆక్రమించు కున్నాయని "స్టోలీ చెప్పారు 27 సంఘము ఐక్యపరచి, పవిత్ర పరచుటకు బదులుగా ఈ ఉద్యమము విభజించి, పాడు చేసినది. ఇది దైవవాక్య సిద్ధాంతములకు ఏమీ తేడా లేకుండా రెండు విధాలుగా చేసింది.

(1) రక్షణ సువార్త సత్యముల నుండి మనుష్యులను మళ్ళించి, మానవ కల్పిత పద్ధతులతో కూడిన వేరొక సువార్త వైపు నడిపించును మరియు సత్యమును రుజువు చేయు క్రైస్తవునిగా నీవుండాలంటే నీవు భాషలలో మాట్లాడాలి లేక ఏదైనా వ్యాధినుండి నీవు విడుదల పొంది స్వస్థపడాలి లేక ఆత్మీయ అద్భుతమును నీవు చేయగలిగాలి. ఆ విధముగా (a) సువార్త అనుగ్రహించు నిరీక్షణను కోల్పోతాం. ఎందుకనగా నీవు ఎటువంటి ఫలములను ఫలించలేదు, సూచక క్రియలు చేయుటకు దీవించబడలేదు, లేక (b) మనుష్యులకు వారిక పశ్చాత్తాప పడనవసరం లేదని నమ్మి ఆత్మీయ గర్వము ఏర్పడుతుంది. వారు పరలోక భాషలలో మాట్లాడుచున్నారు కనుక వారు "లోపల" ఉన్నట్లుగా భావిస్తారు లేక (c) పరిశుద్ధ బాప్తిస్మం అనునది కేవలం ప్రాధమికమైనదని భావించినప్పుడు దానివలన కలుగు దీవెనలందు ఆసక్తి ఏముంది? లేక ప్రభురాత్రి భోజనము చాలా సాధారణమైనదని అనుకున్నప్పుడు దానియందు ఆసక్తి ఏముంటుంది? లేక స్త్రీలకు ఆత్మ ఉంటే వారిని బోధించు విషయములో ఆటంక పరచుట ఎందుకు?

(2) సిద్ధాంత విభేధము మరో విధముగా కూడా దారి తీయును - ఐక్య మత్యమును అభ్యాసము చేయుట. వరములు కలిగినవారందరూ వారు ఈ సిద్ధాంతమును అంగీకరించినా, అంగీకరించకపోయినా ఐక్యతతో ఒకటిగా భావించుదురు. కాని ఇది తప్పుడు సిద్ధాంతము II యోహను 10-11 వచనములలో చాలా స్పష్టముగా ఇలా వ్రాయబడిఉంది. ఎవడైనను ఈ బోధను తేక మీ యొద్ధకు వచ్చిన యెడల వానిని మీ ఇంట చేర్చుకొనవద్దు. శుభమని వానితో చెప్పను వద్దు. శుభమని వానితో చెప్పువాడు వాని దుష్ట క్రియలలో పాలివాడగను. ఈ క్రొత్త శిష్యులకు వారు మోలీనియంను నమ్మినా, నమ్మకపోయినా లేక కెల్విনిజంను అనుసరించిన లేక ఆర్మీనియంనిజం లేక రోమన కేథలికెజం ను అనుసరించినా బేధమేమి లేదు. వారు ఆత్మయందు ఒక్కటే అటువంటి ఆత్మ దేవుని నుండి కలుగ లేదని మనం ఖచ్చితంగా చెప్పగలం పరిశుద్ధాత్మ మనలను "మీరు అతిశయపడుట మంచిది కాదు. పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా? "హెచ్చరిస్తుంది. I కొరింథీ 5:6.

గొప్పప్రేమకు సంబంధించిన అధ్యా కొరి I 13. కొరింథీ సంఘము లోనున్న భాషలకు సంబంధించిన ప్రశ్నలను ఎదుర్కొనుట కొరకే ప్రేమను అభ్యసించుటయే అసలైన గొప్ప మార్గముగా పౌలు సిఫారుసు చేయుచున్నాడు. సంఘములో నైతిక అభివృద్ధి కలిగించు ఆత్మీయాశీర్వాదములను ఆసక్తితో వారు వాంఛించినట్లైతే అది ప్రవచనం కావచ్చు, దైవ సిద్ధాంతమునను సరింపవలెను. అది వ్యక్తి కేంద్రీకృత సంతోషం కాకూడదు. నీవు వరములు ఆశించినట్లైతే నీ స్వంత ఆనందం కొరకు గాక, ఇతరు మేలు పొందునట్లుగా ఉండవలెను. ఎవరైనా భాషలు మాట్లాడు వరము పొంది ఉంటే భాషల కర్థం చెప్పువారు వచ్చువరకు వారు సంఘములో మౌనంగా ఉండవలెను. ఎట్టి పరిస్థితిలోనూ స్త్రీలు మాట్లాడ కూడదు. (14:28-34).

పౌలు భాషలను గూర్చి వివరించుటను "భాషలు మాట్లాడను ఆటంక పరచవద్దం"టూ ముగించాడు. ఈ ఉద్యమమును

కేవలం అలా వదలి వేయమని అర్థం కాదు. ఎవరైనా అతిక్రమంలో పడితే వారిని భాషలు ఉపయోగించవద్దని ఆజ్ఞాపించుటయే కాక, తమని తాము అదుపులో ఉంచుకొనుమని సూచించుదాం అనుటకు ఇది వర్తించును. (14:27-28) మరియు వాటిని ముఖ్యమైన విషయములుగా పరిగణించరాదు. ఆత్మీయ వరములను గూర్చి అనవసర విషయములలో నిమగ్నమై ఉంటే మత సంబంధిత వ్యాపారస్థులను తప్పించవలెను. పరిశుద్ధాత్మ యొక్క యుక్తమైన వరము పరిపూర్ణ సిద్ధాంతములే మరియు దీని ద్వారానే ఇతర వరములను పరీక్షించగలము అని వారు తెలిసికొనవలెను, వారు నీటి బాప్తీస్మం పొందినప్పుడే ఆత్మ బాప్తీస్మం పొందియున్నారని, రక్షకుని యొద్దకు నడిపించబడ్డారని గ్రహించవలెను. వారికి ఆత్మీయ బలము విశ్వాసము, వాక్యము, ప్రార్ధనల వలన కలుగును మరియు విశ్వాసమే పరిశుద్ధాత్మ మనలో ఉన్నాడనుటను సాక్ష్యము. "మీరందరు భాషలతో మాటలాడవలెనని కోరుచున్నాను గాని మీరు ప్రవచింపవెలనని మరి విశేషముగా కోరు చున్నాను. " I కొరింథీ 14:5 క్రైస్తవులు ఆనందపొందే పరిశుద్ధాత్మ బాప్తీస్మంకు గొప్ప విలువైన వరము. కాని దాన్ని అనుసరించడమనునది అనిశ్చితికి, చెడుతనమునకు మరియు విచారమునకు దారి తీస్తుంది. క్రైస్తవులు దానిని ఒక తెగులుగా భావించి విడచిపెట్టవలెను.